విద్యుత్ సదస్సును వినియోగించుకోవాలి

పరకాల, ఆగస్టు 12 : వినియోగదారుల సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న విద్యుత్ వినియోగదారుల సదస్సు(లోకల్ కోర్టు)ను సద్వినియోగం చేసుకోవాలని డీఈ దేవేందర్, ఏఈ సత్యనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం పట్టణ శివారులోని 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో మధ్యాహ్నం 1 గంటకు లోకల్ కోర్టు నిర్వహిస్తున్నామని, విద్యుత్ వినియోగదారుల (సీజీఆర్ఎఫ్) చైర్‌పర్సన్ ఎన్‌వీ వేణుగోపాలచారి, టెక్నికల్ మెంబర్ రమేశ్, ఫైనాన్స్ మెంబర్ చరణ్ దాస్, ఇండిపెండెంట్ మెంబర్ నరేందర్, ఎస్ఈ వెంకటరమణ హాజరవుతారని పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని పలు మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర ఫిర్యాదులను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

నేడు జేడీ లక్ష్మీనారాయణ మోటివేషన్ ప్రోగ్రాం

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 12: హనుమకొండ రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీ ఆధ్వర్యంలో మంగళశారం అంబేద్కర్ భవన్‌లో ఇంటర్ విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ముఖ్యఅతిథిగా సీబీఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ హాజరై విద్యార్థుల ఉన్నత లక్ష్యసాధన కోసం సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

కేయూలో ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు శిక్షణ

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 12 : కేయూలో ఎన్‌సీసీ 10వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు ఆర్మీ శిక్షణ ఇచ్చారు. ఆయుధాలను ఎలా శత్రువులపై గురిపెట్టాలో నేర్పించారు. రెండో శిక్షణలో భాగంగా ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు.

టై, బెల్టుల పంపిణీ

పరకాల, ఆగస్టు 12 : నడికూడ మండలం చర్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక విద్యార్థులకు టై, బెల్టును పంపిణీ చేశారు. సుప్రజా ఫార్మసీ యజమాని అబ్బ జనార్దన్ రూ.5 వేల విలువైన టై, బెల్టులను అందించగా ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రవీందర్, విద్యావలంటీర్లు బాపూరావు, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, సంధ్య, సీఆర్పీ రమేశ్ పాల్గొన్నారు.

'కేంద్రాన్ని గద్దె దింపుదాం'

కాజీపేట, ఆగస్టు 12 : రైల్వే కార్మికుల డిమాండ్లను నెరవేర్చకుంటే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ డీజిల్ బ్రాంచ్ కార్యదర్శి పాక వేదప్రకాశ్ హెచ్చరించారు. సోమవారం స్థానిక బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్‌కే జానీమియా ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలో పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి, 18 నెలల డీఏ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిమిట్ల రాజేశ్వర్‌రావు, యాదగిరి, తిరుపతి, నరేశ్, సత్యనారాయణ, అశోక్, ఢిల్లీ శ్రీనివాస్, నరసయ్య, సదానందం, అంతయ్య, రవీందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **RAPARTHY RAJESHWAR** (New name) previously called **RAPARTHY RAJESAWAR** (Old Name), S/o **RAPARTHY NAGAIAH,** R/o. "H" Towers, Flat no. 302, Opp: Filter bed, Warangal district - 506002. T.S. Solemnly declare.

NTW-17194

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

గ్రీవెన్స్‌కు భారీగా దరఖాస్తులు

- సగానికి పైగా దళితబంధు' అర్జీలే..
- వినతులను త్వరగా పరిష్కరించాలి
- కలెక్టర్ ప్రావీణ్య

హనుమకొండ : ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

నుమకొండ, ఆగస్టు 12 : కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌కు భారీగా దరఖాస్తులు వచ్చాయి. వివిధ సమస్యలపై మొత్తం 349 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టరేట్ అధికారులు తెలిపారు. ఇందులో సగానికి పైగా 182 దరఖాస్తులు దళితబంధుకు సంబంధించినవే వచ్చాయి. కలెక్టర్ పీ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, డీఆర్‌వో వైవీ గణేశ్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 349 దరఖాస్తుల్లో మున్సిపల్ శాఖకు సంబంధించి 18, సర్వే ల్యాండ్ రికార్డుకు సంబంధించి 05, డీఈవో ఆఫీసు 2, వైద్యారోగ్య శాఖ 2, డీపీవో 3, పరకాల ఆర్‌డీవో ఆఫీసు 13, హనుమకొండ ఆర్‌డీవో ఆఫీసు 11, మిగిలినవి తహసీల్దార్ కార్యాలయాలు, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. వీటితో పాటు ప్రజల వద్ద నుంచి చిట్టి, డిపాజిట్ డబ్బులు వసూలు చేసి గడువు ముగిసినా డబ్బులు ఇవ్వకుండా బాధితులను ఇబ్బందులకు గురిచేస్తూ తప్పించుకతిరుగుతున్న చిట్‌ఫండ్స్ యజమానులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తిరుపతి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రీవెన్స్ కార్యక్రమంలో వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరగా పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, డీఆర్డీవో నాగ పద్మజ, డీసీహెచ్‌వో వసంత లక్ష్మి, జిల్లా సంక్షేమాధికారి రాజమణి, బీసీ వెల్ఫేర్ డీడీ రాంరెడ్డి, డీఎంహెచ్‌వో లలితాదేవి, సర్వేల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాసులు, బల్దియా డిప్యూటీ కమిషనర్ రవీందర్‌గౌడ్, కాజీపేట తహసీల్దార్ భావ్‌సింగ్ పాల్గొన్నారు.

దవాఖానలో వసతులు కల్పించాలి

పరకాల : పట్టణంలోని సివిల్ దవాఖానలో సదుపాయాలు కల్పించాలని పలు విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా డీఎంఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు దూడపాక నరేశ్ మాట్లాడుతూ.. దవాఖాన ఆవరణలో రాత్రి పూట విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీజనల్ వాధ్యులతో దవాఖానకు వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉందని, అధికారులు రోగులకు సదుపాయాలు కల్పించడంలో విఫలమవుతున్నారన్నారు. రాత్రి సమయంలో సెక్యూరిటీ గార్డు లేడని, ప్రధాన ద్వారానికి గేటు లేకపోవడంతో పశువులు సంచరిస్తున్నాయని పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే కనీస వసతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు కన్నం సునిల్, వంశీ, సంజీవ్ వర్మ పాల్గొన్నారు.

కబ్జాదారులకు అధికారుల వత్తాసు

శాయంపేట : శాయంపేటలోని డీబీఎం-31 ఎస్సారెస్పీ కాల్వ కబ్జాదారులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోకుండా అధికారులు వత్తాసు పలుకుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రావీణ్యకు ఫిర్యాదు చేసినట్లు ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగుల పవన్‌కల్యాణ్ తెలిపారు. కాల్వను కబ్జా చేసిన వ్యక్తులకు ఎస్సారెస్పీ ఏఈ, ఎంపీవో రంజిత్, కార్యదర్శి రత్నాకర్ వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. కబ్జాదారులపై చర్యలు తీసుకుని రైతులకు కాల్వ నీళ్లు అందేలా చూడాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ నాయకులు నవీన్, వంశీ, ప్రేమ్ పాల్గొన్నారు.

గడువులోగా కళాక్షేత్రం పనులు పూర్తవ్వాలి : కలెక్టర్

హనుమకొండ, ఆగస్టు 12 : కాళోజీ కళాక్షేత్రం పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను కలెక్టర్ గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి పరిశీలించారు. ఆడిటోరియం, పెయింటింగ్స్, టైల్స్, ఎలక్ట్రికల్, ప్లంబర్, ఫ్యాబ్రికేషన్ తదితర పనులను పరిశీలించి అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిర్మాణ పనుల వేగం పెంచాలని, పనిచేసే కార్మికుల సంఖ్యను పెంచి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కుడా ఈఈ భీంరావు, పీవో అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు ఇస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

ఫోన్ పోతే.. సీఈఐఆర్‌లో ఫిర్యాదు చేయండి

సీపీ అంబర్ కిశోర్ ఝా

మహిళకు ఫోన్ అందజేస్తున్న సీపీ

సుబేదారి, ఆగస్టు 12 : ఫోన్ పోతే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా సూచించారు. ఫోన్ పోగొట్టుకుని సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలి సీపీ సోమవారం హనుమకొండలోని సీపీ కార్యాలయంలో ఫోన్ అందజేశారు. ఫోన్లు చోరీ అయినా, పోగొట్టుకున్నా వెంటనే https://www.ceir.gov.inలో ఫిర్యాదు చేయాలన్నారు. కమిషనరేట్ పరిధిలో సీఈఐఆర్ పోర్టల్‌లో 7,022 ఫిర్యాదులు రాగా 4,028 ఫోన్లు గుర్తించి 2,527 ఫోన్లను యజమానులకు అందజేసినట్లు పేర్కొన్నారు.

కొత్తకొండ ఆలయంలో పూజలు

భీమదేవరపల్లి : కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో సోమవారం రాత్రి వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా కుటుంబసమేతంగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గుమ్మడికాయను నెత్తిన పెట్టుకొని కోడెతో ఆలయ ప్రదక్షిణలు చేశారు. అనంతరం కాశీ విశ్వనాథస్వామి, వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సీపీకి శేషవస్త్రం కప్పి స్వామివారి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు రాజయ్య, మొగిళిపాలెం రాంబాబు, శరత్‌చంద్ర, సందీప్, ముల్కనూరు ఎస్సై నంద్రు సాయిబాబు పాల్గొన్నారు.

లేబర్ కార్డుల పేరుతో అక్రమ దందా

సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

శాయంపేట, ఆగస్టు 12 : మండలంలో కొందరు వ్యక్తులు లేబర్ కార్డుల పేరుతో అక్రమ దందా యథేచ్ఛగా కొనసాగిస్తున్నారని, సంబంధిత కార్యాలయ అధికారులు సహకరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ డిమాండ్ చేశారు. శాయంపేటలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జారీ చేసే లేబర్ కార్డులకు అయ్యే రుసుము కంటే ఎక్కువ వసూలు చేస్తున్నారని, అధికంగా ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయిస్తామని చెప్పి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాల వారికి లేబర్ కార్డు ద్వారా వచ్చిన ఇన్సూరెన్స్ డబ్బుల్లో సగం వాటా వసూలు చేస్తున్నారని, దీనికి ఏఎల్‌వో కార్యాలయంలోని అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది నిల్!

ఇద్దరు ఎస్సైలు, హెడ్ కానిస్టేబుల్స్, ఆరుగురు కానిస్టేబుళ్ల బదిలీ

వారం రోజులుగా ఇబ్బందులు పడుతున్న ఫిర్యాదుదారులు

ఆత్మకూరు, ఆగస్టు 12 : ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఇటీవల ఇద్దరు ఎస్సైలు, ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు, ఆరుగురు కానిస్టేబుళ్లను ఉన్నతాధికారులు బదిలీ చేశారు. కానీ, వీరి స్థానంలో కొత్త వారిని భర్తీ చేయలేదు. దీంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు సమస్యలను వివరించేందుకు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. కొత్త కానిస్టేబుళ్లకు ఈ స్టేషన్‌కు రావడం ఇష్టం లేదా? లేకపోతే సంబంధిత అధికారులు వీరి స్థానంలో కొత్త వారిని భర్తీ చేయడం లేదా? అంటూ మండల ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు పోలీస్‌స్టేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి, బదిలీపై వెళ్లిన వారి స్థానంలో కొత్త వారిని భర్తీ చేయాలని కోరుతున్నారు.

చికిత్స పొందుతూ అంగన్‌వాడీ టీచర్ మృతి

మడికొండ, ఆగస్టు 12 : గడ్డి మందు తాగి ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్న అంగన్‌వాడీ టీచర్ అరుముల్ల వినత(35) మృతి చెందింది. మడికొండ ఎస్సై దివ్య కథనం ప్రకారం.. టేకులగూడెం గ్రామానికి చెందిన అరుముల్ల వినత అంగన్‌వాడీ టీచర్‌గా పని చేస్తుండేది. అదే గ్రామానికి చెందిన మాతంగి రాజు తరచూ ఆమె వెంట పడుతూ ఇబ్బందులకు గురి చేస్తుండడంతో ఈ నెల 10న గడ్డిమందు తాగింది. గమనించిన స్థానికులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె భర్త రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆమె ఇద్దరు కుమారులు ఉన్నారు.

కాపర్ వైర్ దొంగిలించిన ఆరుగురి అరెస్టు

కాజీపేట, ఆగస్టు 12 : రైల్వే ఓఎచ్ఈ కాపర్ విద్యుత్తు వైరును చోరీ చేసిన ఆరుగురు నిందితులను ఆర్పీఎఫ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. కాజీపేట ఆర్పీఎఫ్ సిఐ సంజీవరావు సోమవారం రాత్రి తెలిపిన వివరాల ప్రకారం: కాజీపేట – హసన్పర్తి రోడ్ రైల్వే స్టేషన్ మధ్యలోని కోమటిపల్లి రైల్వే గేట్ సమీపంలో నిర్మాణంలో ఉన్న మూడు, నాలుగు లైన్ల మార్గాలకు చెందిన ఓ హెచ్ ఈ కాపర్ విద్యుత్ వైర్ 15 రోజుల క్రితం చోరికి గురైంది. రైల్వే అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో విచారణ చేపట్టి దొంగతనానికి పాల్పడిన గోదావరిఖని, కరీంనగర్, ఉప్పల్, హుజూరాబాద్‌కు చెందిన ఆరుగురు నిందితులు బండి కుమార్, సతీశ్, కిరణ్, పూసల శ్రీధర్, సురేశ్, సమ్మయ్యను అదుపులోనికి తీసుకొని విచారించినట్లు తెలిపారు. విచారణలో వీరి నుంచి చోరికి గురైన ఎనిమిది వందల మీటర్ల కాపర్ వైర్, దాదాపు 8 లక్షల విలువగల వైరును హైదరాబాదులో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దొంగతనానికి ఉపయోగించిన బొలోరో, ఆటో, రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. నిందితులను రైల్వే కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి నిందితులను పరకాల సబ్ జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించినట్లు తెలిపారు.

'ప్రెస్‌క్లబ్ కమిటీపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోం'

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 12 : సామాజిక మాధ్యమాల్లో ప్రెస్‌క్లబ్ కమిటీపై ఏ సభ్యుడైనా నిరాధార, తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోబోమని కమిటీ హెచ్చరించింది. కొంతకాలంగా కమిటీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్.. జర్నలిస్ట్ యోగిరెడ్డి ఆత్మహత్యకు క్లబ్ కమిటీనే కారణమని పోస్ట్ చేయడాన్ని తీవ్రంగా పరిగణించింది. శ్రీనివాస్‌ను సమావేశానికి పిలిచి, వివరణ కోరిన అనంతరం ఆయన సభ్యత్వాన్ని రద్దు చేస్తూ తీర్మానించింది. సమావేశంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, ఉపాధ్యక్షుడు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను, కొడిపల్లి దుర్గాప్రసాద్, అల్లం రాజేశ్‌వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు సంపెట సుధాకర్, వరప్రసాద్, సుధాకర్, బూర్ల నరేందర్, విష్ణువర్ధన్, సభ్యులు హరీశ్, శ్రీకాంత్, నయీంపాషా, వేణుగోపాల్, దిలీప్, సంజీవ్, రాజు, విజయ్‌రాజ్ పాల్గొన్నారు.

రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి పంట రుణాలివ్వాలి

టస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రావు

సుబేదారి, ఆగస్టు 12 : రుణమాఫీ పొందిన రైతులకు తిరిగి వెంటనే రుణాలు ఇవ్వాలని టస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు బ్యాంకు అధికారులను ఆదేశించారు. సోమవారం నక్కలగుట్టలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో రుణమాఫీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 19 వరకు ఆధార్ కార్డ్ ఆధారంగా పంట రుణాలు తీసుకునే రైతుల వివరాలు ఆన్‌లైన్ చేయాలని అధికారులకు సూచించారు. అర్హులైన రైతుల జాబితాను సకాలంలో ప్రభుత్వానికి అందజేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించే సంఘాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్, డీజీఎం అశోక్, ఏజీఎంలు మధు, స్రవంతి, కృష్ణమోహన్, రాజు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జీవో46పై వివరిస్తున్న రాకేశ్‌రెడ్డి

మంత్రి పొన్నంను కలిసిన బీఆర్ఎస్ నేత రాకేశ్‌రెడ్డి

హనుమకొండ, ఆగస్టు 12 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చొరవతో జీవో 46 బాధితులతో కలిసి పార్టీ నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. జీవో 46తో కలుగుతున్న నష్టంపై రాకేశ్‌రెడ్డితో పాటు బాధితులు మంత్రికి వివరించారు. ఈ నెల 19న ఈ జీవోపై హైకోర్టులో జరిగే విచారణకు ప్రభుత్వం తరుపున అడ్వకేట్ జనరల్ హాజరయ్యేలా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామన్నారు.

పోస్టాఫీస్ పథకాలపై అవగాహన

హనుమకొండ, ఆగస్టు 12 : పోస్టాఫీసు పథకాలపై హనుమకొండ ప్రధాన తపాలా కార్యాలయంలో సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్పీడీసీఎల్ పీవో ఉదయ్‌కుమార్, హనుమకొండ ఉప తపాలా పర్యవేక్షకులు మూల రమాదేవి పొదుపు, ప్రమాద బీమా, జీవిత బీమా, హెల్త్ ఇన్సూరెన్స్ పథకాలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పోస్టుమాస్టర్ పవన్ కుమార్, ఐపీపీబీ మేనేజర్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు.

బ్రిలియంట్ బయో ఫార్మాస్యూటికల్‌కు కేయూ విద్యార్థుల ఎంపిక

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 12 : కాకతీయ యూనివర్సిటీ బయో టెక్నాలజీ విద్యార్థినులు బొప్పని అలేఖ్య, అయేషా సిద్దిఖ్వకు హైదరాబాద్ బ్రిలియంట్ బయోఫార్మాస్యూటికల్ కంపెనీ ఆఫర్ లెటర్స్ పంపించింది. వీరికి నెలకు రూ.16,500 చొప్పున వేతనం చెల్లిస్తారు. వీరికి ఆఫర్ లెటర్స్‌ను యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేశ్‌లాల్ అందించారు. విభాగాధిపతి శాస్త్రీ తాడూరి, ఫ్యాకల్టీ మెంబర్స్ ఏవీ రావు, శ్రీనివాస్ వారిని అభినందించారు.

జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి

హనుమకొండ చౌరస్తా, ఆగస్టు 12 : జర్నలిస్టులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలంగాణ అభ్యుదయవాదుల ఐక్యవేదిక కన్వీనర్ చింతకింది కుమారస్వామి సూచించారు. సోమవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమైన జర్నలిస్టులను ప్రభుత్వం విస్మరించిందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి విధివిధానాలు రూపొందించి అమలు చేయాలన్నారు. అనంతరం జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబానికి రూ.5 వేలను ఇవ్వాలని ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారం సదయ్యకు అందజేశారు. సమావేశంలో కో కన్వీనర్లు దూడల సాంబయ్య, అకినేపల్లి వెంకటేశ్వర్లు, చీకటి ప్రకాశ్, గాడిపెల్లి మధు పాల్గొన్నారు.

రూ.50 వేల చెక్కు అందజేత..

జర్నలిస్టు యోగిరెడ్డి కుటుంబానికి చక్రవర్తి హాస్పిటల్ ఎండీ డాక్టర్ తరుణ్‌కుమార్ రూ.50వేలు అందించారు. ప్రెస్‌క్లబ్‌లో ఆయన చెక్కును అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్యకు అందజేశారు.

ఘనంగా గ్రంథాలయ దినోత్సవం

హనుమకొండ చౌరస్తా : కేయూలో లైబ్రేరియన్స్ డేలో పాల్గొన్న ప్రిన్సిపాల్ సురేశ్‌లాల్, అధ్యాపకులు

ఆత్మకూరు : రంగనాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ అనిత

హనుమకొండ చౌరస్తా/ భీమదేవరపల్లి/ ఆత్మకూరు, ఆగస్టు 12 : గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ 132వ జయంతి సందర్భంగా సోమవారం కేయూ కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా లైబ్రేరియన్స్ డే నిర్వహించారు. యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సురేశ్‌లాల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేంద్ర గ్రంథాలయంలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. గ్రంథాలయ మెంబర్ ఇన్‌చార్జి ప్రొఫెసర్, గ్రంథాలయ విభాగాధిపతి రాధికారాణి, గ్రంథాలయ విశ్రాంతాచార్యులు రమణయ్య కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఐసీ కోర్స్‌లో మొదటి ర్యాంక్ విద్యార్థి అఖిలకు బంగారు పతకం ప్రదానం చేశారు. కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల లైబ్రేరియన్ ఇంద్రసేనారెడ్డిని ఉత్తమ లైబ్రేరియన్, ఎంబీఏ విద్యార్థి ప్రియాంకకు ఉత్తమ చదువరి అవార్డు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు వేదాంతం కృష్ణమాచార్య, సత్యనారాయణ, మనోహర్ రావు, రాజేశ్వర్‌రావు, ఇజాక్ ప్రభాకర్, జవహర్, గ్రంథాలయ విశ్రాంత ఉద్యోగులు కోటేశ్వర్‌రావు, అంజయ్య, యుగంధర్ రావు, జయప్రకాష్ పాల్గొన్నారు. భీమదేవరపల్లి మండలంలోని ప్రజా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం నిర్వహించారు. గ్రంథాలయాల పితామహుడు ఆర్ ఎస్ రంగనాథన్ 132వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డాక్టర్ ఎదులాపురం తిరుపతి, గ్రంథాలయ కమిటీ సభ్యులు పల్లా ప్రమోద్‌రెడ్డి, మాడుగుల కొమురయ్య, తాళ్ల వీరేశం పాల్గొన్నారు. ఆత్మకూరు మండలం పెద్దాపురం జ్యోతిరావు పూలే స్కూల్‌లో రంగనాథన్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ దామెర అనిత పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక గ్రంథాలయాల స్థాపనకు ఆయన కృషి చేశారన్నారు. క్రార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనిత పాల్గొన్నారు. హసన్‌పర్తి మండలం ఎర్రగట్టుగుట్ట సమీపంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి రంగనాథన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ కోమల్‌రెడ్డి, గ్రంథాలయ చైర్‌పర్సన్ శ్రీలత, పీఆర్‌వో ప్రభాకరాచారి పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

డీఎస్ఆర్ కోళ్ల ఫాం మూసి వేయాలి

కలెక్టరేట్ ఎదుట గ్రామస్తుల నిరసన

హనుమకొండ, ఆగస్టు 12 : డీఎస్ఆర్ కోళ్ల ఫాంను మూసి వేయాలని ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ల (కందిబండ), పెంచికల్‌పేట, కేశవాపూర్ గ్రామస్తులు డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ ప్రావీణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గడ్డం సదానందం మాట